**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 19.05.2017.**

**పదవీవిరమణ చేసిన మహిళా హోంగార్డుకు**

**నగరంలో విధులు నిర్వహిస్తున్న హోంగార్డుల (వారి ఒకరోజు వేతనం) ఆర్థిక సహాయం**

విజయవాడ నగరంలో పనిచేస్తున్న హోంగార్డులలో ఎవరైనా పదవీవిరమణ చేసిన వారికి ప్రభుత్వం నుండి ఎటువంటి ఆర్థిక సహాయం ఉండదు. దీని వలన పదవీవిరమణ చేసిన హోంగార్డు కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఆ కుటుంబాల వారు ఇబ్బందులు పడకుండా ఉండటానికి నగరంలో పనిచేస్తున్న హోంగార్డులు అందరూ కలిసి స్వచ్ఛందంగా వారికి వచ్చే వేతనంలో ఒక రోజు వేతనాన్ని ఆ పదవీవిరమణ చేసిన వారి కుటుంబానికి అందించేందుకు గత కొంతకాలంగా హోంగార్డు అసోసియేషన్ ప్రయత్నిస్తోంది. ఈ ప్రయత్నంలో భాగంగా తమ విన్నపములను పై అధికారులకు విన్నవించగా వెంటనే నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతంసవాంగ్ ఐ.పి.ఎస్ గారు సహృదయంతో అంగీకరించి, అనుమతి ఇవ్వడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.25.02.2017న పదవీ విరమణ చేసిన మహిళా హోంగార్డ్ శ్రీమతి పి.విజయకుమారికి, రూ.4,11,600/-ల చెక్కు రూపంలో నగదును పోలీస్ కమీషనర్ గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.

ఈ కార్యాక్రమంలో నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్. గారితో పాటు, డి.సి.పిలు శ్రీ కాంతి రానా టాటా గారు, శ్రీ పాలరాజు గారు, శ్రీ జి.వి.జి.అశోక్ కుమార్ గారు, హోంగార్డ్స్ ఆర్.ఐ. శ్రీ రామకృష్ణ గారు మరియు హోంగార్డు అసోషియేషన్ అధ్యక్షులు కార్యవర్గం తదితరులు పాల్గొన్నారు.

-- xx --